'ప్రజావాణి'లో 6 ఫిర్యాదులు

ప్రజల ఫిర్యాదులు స్వీకరిస్తున్న జోనల్ కమిషనర్ పంకజ

ఎల్బీనగర్ , జూన్ 10 : ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ ఆధ్వర్యంలో ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 6 దరఖాస్తులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ విభాగానికి సంబంధించి 3, ఇంజినీరింగ్ విభాగంకు సంబంధించి 2, పార్కులకు సంబంధించి 1 ఫిర్యాదు అందింది. సమస్యలను సంబంధిత విభాగాలకు పంపించి పరిష్కారం కోసం కృషి చేస్తామని జోనల్ కమిషనర్ తెలిపారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

చిక్కడపల్లి, జూన్ 10 : బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన నియోకర్సర్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతలు నిర్వహిస్తున్నట్లు నియోకర్సర్ అడ్మిన్ మేనేజర్ పి.రాణాప్రతాప్ తెలిపారు. కంప్యూటర్ బేసిక్స్, ఇంగ్లిష్, తెలుగు టైపింగ్ కోర్సు ల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు 95154 28749లో సంప్రదించవచ్చునని తెలిపారు.

జాబ్ మేళా విజయవంతం

అబిడ్స్ : డెక్కన్ బ్లాస్టర్స్ చైర్మన్ మన్నన్‌ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం మెజా జాబ్ ఫెయిర్-2024 విజయవంతమైంది. ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నాంపల్లి రెడ్‌రోజ్ ఫంక్షన్ హాల్‌లో మేళా నిర్వహించారు. 70 కంపెనీల హెచ్‌ఆర్ ప్రతినిధులు 200కు పైగా విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించి అర్హులకు ఆఫర్ లెటర్లను అందజేశారు. టెక్ వెబ్ ల్యాబ్స్ సహకారంతో జాబ్ ఫెయిర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పైప్‌లైన్ల నిర్మాణం కోసం

మరో 40 కోట్లు మంజూరు చేయండి

జలమండలి ఎండీని కోరిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డిని కలిసి అదనపు నిధుల కోసం విన్నవిస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ , జూన్ 10 : ఎల్బీనగర్ నియోజకవర్గంలోని శివారు కాలనీల మంచినీటి పైప్‌లైన్ నిర్మాణం కోసం అదనంగా రూ. 40 కోట్ల నిధులు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం ఉదయం జలమండలి ఎండి సుదర్శన్‌రెడ్డిని ఎమ్మెల్యే కలిసి.. నియోజకవర్గంలోని డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని పలు డ్రైనేజీ, మంచినీటి సమస్యలను జలమండలి ఎండి దృష్టికి తెచ్చామన్నారు. ప్రధానంగా గతంలో దాదాపు 80 కిలోమీటర్ల మేర నూతన వాటర్‌లైన్లతో పాటుగా సుమారు రూ.50 కోట్లతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. తాజాగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కోసం అదనంగా మరో రూ.20 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గతంలో తాము ప్రతిపాదించిన మరో 18 కిలోమీటర్ల మేర నూతన వాటర్ లైన్లు వేసేందుకు అదనంగా మరో రూ.40కోట్లు మంజూరు చేయాలని జలమండలి ఎండిని కోరడం జరిగిందన్నారు. ఈ మేరకు ఎండి త్వరలోనే నూతన నిధులకు సంబంధించిన పనులు ప్రారంభిస్తామని తెలిపారని ఎమ్మెల్యే తెలిపారు. తాము కోరిన వెంటనే నిధులను మంజూరు చేస్తూ పనులు చేపట్టేందుకు సహకరించిన జలమండలి ఎండికి ఎమ్మెల్యే ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల రాజారెడ్డి, కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, శ్రీనివాస్ నాయక్, సుజిత్ పాల్గొన్నారు.



కందుకూరులో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

తక్షణమే రైతు భరోసా ఇవ్వండి..

రైతుల నమ్మకాన్ని వమ్ముచేయొద్దు : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, జూన్ 10 : రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు రైతు భరోసా పథకాన్ని అమలు చేయడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. సోమవారం ఆమె కందుకూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. తొలకరి వర్షాలు కురుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని అన్నారు. ప్రభుత్వం రైతు భరోసా వేస్తుందని రైతులు నమ్మకంతో ఉన్నారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయవద్దని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసాను రూ. 15వేలు ఎకరాకు ఇస్తామని చెప్పి.. ఇప్పటి వరకు చెల్లించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ వర్షాలు కురిసిన వెంటనే రైతుల ఖాతాల్లో వేశారని గుర్తు చేశారు. ఈ విషయం ప్రస్తుత ప్రభుత్వానికి తెలియదా అని అన్నారు. రైతులు ఇప్పుడు కేసీఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. నేటికి కూడా వృద్ధులకు పింఛన్లు ఇవ్వడం లేదని, ప్రభుత్వం రైతులకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు చెప్పిన విధంగా తక్షణమే ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, కామేశ్ రెడ్డి, సీనియర్ నాయకులు కాకి దశరథ ముది రాజ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, సురుసాని కొండల్‌రెడ్డి, డైరెక్టర్లు పొట్టి ఆనంద్, సురుసాని శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తిక్, సురుసాని సుదర్శన్‌రెడ్డి, బర్కం వెంకటేశ్, దేశం మోహన్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, డాక్టరు జంగయ్య, సురుసాని కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సహారాకాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న సహారాస్టేట్స్ కాలనీ మెయింటెనెన్స్ కమిటీ సభ్యులు

మన్సూరాబాద్, జూన్ 10: సహారాస్టేట్స్ కాలనీలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నుకున్న మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారాస్టేట్స్ కాలనీ మెయింటెనెన్స్ కమిటీ కార్యవర్గసభ్యులు సోమవారం ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వెంకటాద్రి ప్యానెల్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణంతోపాటు బహర్ 10వ బ్లాక్ వద్ద తరచూ తలెత్తుతున్న వరద ముంపు సమస్యకు పరిష్కారం చూపాలని అధ్యక్షుడు సయ్యద్ జానీ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇప్పటికే కాలనీలో సుమారు కోటి రూపాయలతో ప్రధాన రహదారుల్లో సీసీరోడ్లు వేయడం జరిగిందని తెలిపారు. కాలనీలో మిగిలిపోయిన అంతర్గత రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మేకల ప్రభా కర్‌రెడ్డి, శ్రీనివాసరావు, కోశాధికారి శేఖరయ్య, సంయుక్త కార్యదర్శులు భీమానాయక్, ఆర్. మంజుల, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు

చిక్కడపల్లి, జూన్ 10 : పార్టీ కోసం పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తగిన విధంగా గుర్తింపు ఉంటుందని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ అన్నారు. సోమవారం గాంధీనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రం శ్రీనివాస్ గుప్తాను సన్మానించారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు శ్యామ్‌యాదవ్, నాయకులు శ్రీకాంత్, జీవై గిరి, రవిశంకర్‌గుప్తా, బి.కిరణ్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

హయత్‌నగర్ ఎంఈఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు, సీఐటీయూ నాయకులు

హయత్‌నగర్, జూన్ 10 : మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాయకులు ఏర్పుల నరసింహా డిమాండ్ చేశారు. సోమవారం హయత్‌నగర్ మండల కార్యాలయ ఆవరణలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతేడాది అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు బిల్లులు రాక పోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. ఈనెల 12 నుంచి స్కూల్స్ ప్రారంభమవుతాయని, మళ్లీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎలా పెడతారని ప్రశ్నించారు. గుడ్ల పైసలు అక్టోబర్ నుంచి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి సకాలంలో బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మమ్మ, నిర్మలమ్మ, అలివేలు, మంజుల, నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

వనస్థలిపురం, జూన్ 10 : పేదలకు చెందిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా వనస్థలిపురం పోలీసులు పట్టుకున్నారు. సీఐ అశోక్‌రెడ్డి వివరాల ప్రకారం... కమ్మగూడ శివాజీనగర్ కాలనీలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని సోమవారం డీసీఎంలో తరలించేందుకు యత్నిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి.. 230 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేస్తున్నారు. సుమారు 10 టన్నులు ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసులో వనస్థలిపురం డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయంలో నివాసముండే పవార్ నెహ్రూ, పచ్చిమ బెంగాల్‌కు చెందిన జితేన్ మండల్, సువాన్ సేఖ్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఖాళీ భవనాలను పాఠశాల, ఆరోగ్యకేంద్రానికి కేటాయించాలి

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుర్మల్‌గూడలో ఉన్న జెన్‌ఎన్‌యూఆర్ కాంప్లెక్స్‌లో ఖాళీగా ఉన్న భవనాలను ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం, అంగన్ వాడీ కేంద్రానికి కేటాయించాలని బడంగ్‌పేట మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి .. అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌ను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. త్వరగా పనులు అయ్యే విధంగా చూడాలని కోరారు.

– బడంగ్‌పేట, జూన్10

వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఉప్పల్, జూన్ 10: వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ సూచించారు. చిలుకానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్‌శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్‌తో ఆలస్యమైన పనులు సత్వరం పూర్తిచేయాలని సూచించారు. చెత్తను రోడ్లపై వేయకుండా చూడాలని, డ్రైనేజీ సమస్యలు లేకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పూడికతీత పనులు సత్వరం పూర్తిచేసేవిధంగా చూడాలన్నారు.

కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అభినందనలు

కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీ బండి సంజయ్‌కుమార్‌ను సోమవారం ఢిల్లీని ఆయన నివాసంలో బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు పార్లమెంట్ సభ్యులకు కేంద్ర మంత్రి పదవులు దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ మంత్రులిద్దరు అభివృద్ధిలో కీలక భూమిక పోషించనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.

– సైదాబాద్/మలక్‌పేట

కృషి హోమ్స్ విద్యార్థులు అదృశ్యం

గణేశ్, సన్నీ సామ్యూల్(ఫైల్)

మేడ్చల్, జూన్ 10: మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో ఉన్న కృషి హోమ్స్‌లో ఆశ్రయం పొందుతున్న ఇద్దరు విద్యార్థులు అదృశ్యమయ్యారు. పోలీసుల కథనం ప్రకారం. ..వనపర్తి ప్రాంతానికి చెందిన 8వ తరగతి చదివే గణేశ్, 4వ తరగతి చదివే కుషాయిగూడకు చెందిన సన్నీ సామ్యూల్ సోమవారం ఉదయం 8గంటల ప్రాంతంలో కృషి హోమ్స్ నుంచి ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లిపోయారు. నిర్వాహకులు వారి కోసం పరిసర ప్రాం తాల్లో వెతికారు. స్నేహితుల వద్ద వాకబు చేశారు.అయినా ఆచూకీ లభించలేదు. దీంతో మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

విత్తన దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న టాస్క్‌ఫోర్స్ టీమ్ బృందం

శామీర్‌పేట, జూన్ 10: గడువు దాటిన నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ ఏడీఏపవెంకటరాంరెడ్డి హెచ్చరించారు. మూడుచింతలపిల్లి మండలంలోని విత్తన దుకాణాల్లో సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలనే విక్రయించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. నకిలీ విత్తనాలు, గడువు దాటిన విత్తనాల విక్రయాన్ని అరికట్టేందుకే టాస్క్ ఫార్స్ టీమ్ తనిఖీలు నిర్వహిస్తుందన్నారు. రైతులకు విత్తనాలు విక్రయించిన వెంటనే బిల్లులు ఇవ్వాలని దుకాణదారులకు సూచించారు. రైతులు, పంట కాలం పూర్తి అయ్యేవరకు బిల్లులను భద్రపరుచు కోవాలన్నారు. అదే విధంగా దుకాణాల్లో ఉన్న స్టాక్ రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ యాదగిరి, సీడ్ సర్టిఫికేషన్ అధికారి మహేశ్, మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు

అబిడ్స్, జూన్ 10 : నాంపల్లి యూ సుఫియన్ దర్గాలో జరుగనున్న ఉర్సు ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం ఎమ్మెల్సీ మిర్జా రహమత్‌బేగ్ అలీ అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు చ ర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ సూ చించారు. ఈ కార్యక్రమంలో ఎంఐ ఎం నాయకుడు జాఫర్‌ఖాన్ ఉన్నారు.

ఇన్నోవేషన్లకు ప్రోత్సాహం

వాయిస్ కంట్రోలర్ కార్ యూజింగ్ ఆర్డినో ఇన్నోవేషన్ గురించి ప్రిన్సిపాల్‌కు వివరిస్తున్న సహాయ శిక్షణాధికారి శీలావాణి, విద్యార్థులు

సుల్తాన్‌బజార్, జూన్ 10. ప్రభుత్వ ఐటీఐల విద్యార్థులకు ఆయా ట్రేడ్‌లలో విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఇన్నోవేషన్లకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ సనత్‌నగర్ ప్రిన్సిపాల్ బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం విజయనగర్‌కాలనీ మల్లేపల్లి ఐటీఐ క్యాంపస్ ఆవరణలో ఉన్న సనత్‌నగర్ ప్రభుత్వ ఐటీఐలో ఎలక్ట్రానిక్, ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లలో మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రూపొందించిన ఇన్నోవేషన్లను ఆయన తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వాయిస్ కంట్రోల్ రోబోట్ కార్ యూజింగ్ ఆర్డినో, ఆర్డినో బోర్డు, మోటార్ షీల్డ్, బ్యాటరీలు, బ్లూటూత్ సెన్సార్, టూ మోటార్ విత్ వీల్‌లను సహాయ శిక్షణాధికారి శీలవాణి నేతృత్వంలో సుమారు 5 మంది విద్యార్థులు రూపొందించినట్లు తెలిపారు. ఈ రోబోట్ ఆర్డినో మొబైల్‌లో వాయిస్‌తో ఎలా చెబితే అలా వెళ్తుందని అన్నారు. అంతేగాక సహాయ శిక్షణాధికారి శ్రావణ్ స్వరూప్ నేతృత్వంలో విద్యార్థులు హాస్టల్ రూమ్‌లో విద్యుత్ బల్బుల వినియోగంపై ఇన్నోవేషన్ రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

హాస్టల్ రూమ్ ఇన్నోవేషన్ వివరాలు ప్రిన్సిపాల్‌కు తెలుపుతున్న సహాయ శిక్షణాధికారి శ్రావణ్ స్వరూప్, విద్యార్థులు

అక్రమంగా గోవుల తరలింపును అరికట్టాలి

అఖిల భారత గోసేవ ఫౌండేషన్ అధ్యక్షుడు బాలకృష్ణగౌడ్

సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ జానకి ధరావత్‌కు వినతి పత్రం అందజేస్తున్న బాలకృష్ణగౌడ్, గోవర్ధర్ రెడ్డి తదితరులు

సైదాబాద్, జూన్ 10 : బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా తరలిస్తున్న గోవులను కాపాడాలని అఖిల భారత గోసేవ ఫౌండేషన్ అధ్యక్షుడు బాలకృష్ణగౌడ్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డిలు కోరారు. ఈ మేరకు సోమవారం వారు..సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ జానకి ధరావత్‌ను సైదాబాద్‌లోని డీసీపీ కార్యాయలంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బక్రీదు పండుగను పురస్కరించుకొని పాతబస్తీలోకి వేలాది గోవులు అక్రమంగా తరలిస్తున్నారని, వాటిని అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. బక్రీదు పండుగ సందర్భంగా పాతబస్తీలో గోవధ జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, వివిధ ప్రాంతాల నుంచి అక్రమంగా తరలించే గోవులను కా పాడాలని డీసీపీని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గోసేవ ఫౌండేషన్ సహాయక కార్యదర్శి మల్లేశ్‌గౌడ్, రాఘవేందర్, మాణిక్ ప్రభుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ పార్కింగ్‌కు పాల్పడితే చర్యలు

శివసాయినగర్‌లో పర్యటించి అక్రమ పార్కింగ్‌పై సంబంధిత అధికారులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, జూన్ 10: వాణిజ్య వ్యాపార సముదాయాలు, ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులలో అక్రమ పార్కింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడలోని డీమార్ట్ నుంచి శివసాయినగర్ వరకు ట్రాఫిక్ అధికారులు, కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుషాయిగూడ డీమార్ట్ నుంచి శివసాయినగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలోని వ్యాపార సముదాయాల ముందు అక్రమ పార్కింగ్ పట్ల తగు చర్యల తీసుకుంటామన్నారు. కాలనీల్లో వ్యాపార వాణిజ్య సముదాయాలతో నిత్యం పార్కింగ్ సమస్యలను స్థానికులు ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి వచ్చిందని, సమస్య వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, కుషాయిగూడ ట్రాఫిక్ ఎస్సై మల్లేశ్, సీసీఎస్ ప్రతినిధి పద్మారెడ్డి, నాయకులు మహేశ్‌గౌడ్, నాగేశ్వర్‌రావు, కనకరాజుగౌడ్, నర్సింహారెడ్డి, గుమ్మడి జంపాల్‌రెడ్డి, కర్రె సత్యనారాయణ, కనకయ్య, శ్రీశైలం, దయాకర్‌రెడ్డి, వెంకటేశ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఏకపక్షంగా సమీక్షా సమావేశం..

- **హాజరుకాని బడంగ్‌పేట కార్పొరేషన్ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు**
- **సమాచారం అందించినా స్పందన కరువు..**
- **హాజరైన మేయర్, డిప్యూటీమేయర్, అధికారులు**

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

బడంగ్‌పేట, జూన్10: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, కార్పొరేటర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సోమవారం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ సమీక్షా సమావేశం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమీక్షా సమావేశానికి కార్పొరేటర్లు హాజరు కావాలని సమాచారం ఇచ్చినా.. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు రాలేదు. ఏకపక్షంగా సమావేశం నిర్వహించారని గుర్తించినవారు సమావేశానికి రాలేదని సమాచారం. అయితే.. బీజేపీ కార్పొరేటర్లు వివాహార యాత్రలో ఉండగా, బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఎమ్మెల్యే సమీక్షా సమావేశానికి హాజరుకాగా.. కాంగ్రెస్ కార్పొరేటర్లు స్థానికంగా ఉన్నా హాజరు కాలేదు. ఈ సమావేశానికి డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమిషనర్ రఘుకుమార్, ఆర్వో చంద్రశేఖర్, డీఇ జ్యోతి, ఏఈలు బిక్ నాయక్, ననీల్, తదితరులు హాజరయ్యారు. రూ.40 కోట్లతో తీర్మానం చేసిన సీసీ రోడ్లు, రూ.12కోట్లతో డ్రైనేజీ, రూ.10 కోట్లతో బీటీ రోడ్లకు, రూ.2కోట్లతో కమ్యూనిటీ హాళ్లు, 1.70కోట్లతో మరి కొన్ని పనులు చేపట్టడం జరుగుతుందని మేయర్ తెలిపారు. రూ.12కోట్లకు టెండర్ ప్రక్రియ పూర్తి అయిందన్నారు. హెచ్ఎండీఏ నిధులతో మూడు దఫాలుగా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అయితే ఏకపక్షంగా సమీక్షలు పెట్టడం పై కార్పొటర్లు పెదవి విరుస్తున్నారు. ఎవరు అందుబాటులో లేని సమయంలో సమీక్షలు పెట్టడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్లు సమావేశానికి రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. దీంతో బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గంలో విభేదాలు బగ్గు మంటున్నట్లు తెలుస్తోంది. సమీక్షా సమావేశం ఎందుకు పెట్టారో కూడా కమిషనర్ మీడియాకు తెలియనివ్వడం లేదు. సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అధికారికంగా చెప్పకుండా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడంపై అంతా గందరగోళంగా మారింది. పనులు అంపూర్తిగా ఉన్నవాటిని పక్కన పెట్టి అవసరం లేని వాటిని చేస్తున్నారని కార్పొరేటర్లు మండి పడుతున్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న తతంగం చిలికి చిలికి గాలివానగా మారే ప్రమాదం ఉందని తెలుస్తోంది.

నేషనల్ డాక్టర్స్ క్రికెట్ లీగ్ చాంప్ రన్నరప్‌గా..

హైదరాబాద్, నమస్తే తెలంగాణ, ఆట ప్రతినిధి జూన్ 10 : నేషనల్ డాక్టర్స్ క్రికెట్ లీగ్ చాంపియన్‌షిప్ రన్నరప్ టైటిల్‌ను హైదరాబాద్ సూపర్ కింగ్స్‌గా హాస్పిటల్స్ జట్టు నిలిచింది. ముంబై క్రికెట్ స్పార్టాన్స్ హాస్పిటల్స్ జట్టు టైటిల్‌ను దక్కించుకుంది. సోమవారం రాజేంద్ర నగర్‌లోని విజయ్ ఆనంద్ క్రికెట్ మైదానంలో మైటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నంద పాండే ఆధ్వర్యంలో జరిగిన ఫైనల్స్‌లో ముంబై హాస్పిటల్స్ జట్టు ఐదు వికెట్ల తేడాతో హైదరాబాద్ హాస్పిటల్స్ జట్టుపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ హాస్పిటల్స్ జట్టు 143 పరుగులు చేసింది. ముంబై హాస్పిటల్స్ జట్టు